# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 157 గుంటూరు, సోమవారం 16- 02 - 2026 పేజీలు : 4 వెల. 2 /-







# నేడు అమరావతికి బిల్ గేట్స్

## సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి లోకేశ్‌లతో భేటీ



**అమరావతి, గుంటూరు, ఫిబ్రవరి 15 క్రైమ్ కౌంటర్ న్యూస్):** గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ బిల్ గేట్స్ సోమవారం అమరావతికి వస్తున్నారు. సచివాలయంలో సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌తో బిల్ గేట్స్ సమావేశమవుతారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రాజెక్టులను గేట్స్ బృందం పరిశీలించనుంది. ఉదయం పది గంటలకు బిల్ గేట్స్ బృందం సచివాలయం మొదటి బ్లాక్‌లోని ఆర్‌టీజీఎ?సకు చేరుకుని వాట్సప్ ద్వారా మనమిత్ర పేరిట పౌరులకు అందిస్తున్న 800కు పైగా సేవలను గురించి తెలుసుకుంటారు. ప్రధానంగా ప్రకృతి వైపరీత్యాలపై ముందస్తుగా సమాచారం ఇవ్వడం ద్వారా ప్రాణ నష్టాన్ని ఎలా నివారిస్తున్నామో బిల్ గేట్స్‌కు లోకేశ్ వివరిస్తారు. ఇందుకు ఇటీవల రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన తుఫానులు, వాటి ప్రభావంతో జరిగిన నష్టాలను నామమాత్రం చేయడం వంటి అంశాలను కూడా బిల్ గేట్స్ బృందానికి లోకేశ్ వివరించనున్నారు. సీఎం చంద్రబాబు నివాసానికి సమీపంలోని పచ్చటి అరటితోటలో గేట్స్‌తో చర్చలకు వేదికని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆయన సంజీవని ప్రాజెక్టు గురించి చర్చించడంతో పాటు టెక్నాలజీని వినియోగించి సాగు చేస్తున్న రైతులతోనూ సమావేశం అవుతారు.



### చేతులెత్తేసిన పాకిస్థాన్..

## 61 పరుగుల తేడాతో టీమిండియా గెలుపు.

**ఫిబ్రవరి 15 క్రైమ్ కౌంటర్ న్యూస్):** టీ-20 ప్రపంచకప్‌లో టీమిండియా మరో సునాయాస విజయం సాధించింది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ముందు బ్యాటింగ్‌లోనూ, తర్వాత బౌలింగ్‌లోనూ మెరిసి పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. ఈ విజయంతో టీమిండియా సూపర్-8కి క్వాలిఫై అయిపోయింది. టీ-20 ప్రపంచకప్‌లో భాగంగా భారత్, పాకిస్థాన్ మధ్య కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో మ్యాచ్ జరిగింది. 176 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాక్ 114 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత బౌలర్లు సమష్టిగా రాణించి పాక్‌ను స్వల్ప స్కోరుకే కట్టడి చేశారు. పాక్ బ్యాటర్లలో ఉస్మాన్ (44) ఒంటరి పోరాటం చేశాడు.టాస్ గెలిచిన పాక్ కెప్టెన్ సల్మాన్ అఘా బౌలింగ్ ఎంచుకున్నాడు. బౌలింగ్‌కు అనుకూలించిన స్లో పిచ్‌పై ఆరంభంలోనే టీమిండియా ఓపెనర్ అభిషేక్ శర్మ డకౌట్ అయ్యాడు. అయితే మరో ఓపెనర్ ఇషాన్ కిషన్ (40 బంతుల్లో 77) మాత్రం పాక్ బౌలర్లకు చుక్కలు చూపించాడు . పది ఫోర్లు, మూడు సిక్స్‌లతో పరుగుల వరద పారించాడు. అయుబ్ బౌలింగ్‌లో ఇషాన్ అవుటైన తర్వాత పరుగుల వేగం కాస్త నెమ్మదించింది. ఆ దశలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (32), తిలక్ వర్మ (25) ఆచితూచి ఆడుతూ ఇన్నింగ్స్‌ను నిర్మించారు. సూర్య మరోసారి కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. చివర్లో దూబె (27) వేగంగా ఆడాడు. చివరకు టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 175 పరుగులు చేసింది 176 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాక్ ఆరంభంలోనే టాపార్డర్ వికెట్లు కోల్పోయింది. ఉస్మాన్ కాసేపు వికెట్ల పతనాన్ని అడ్డుకున్నాడు. అతడికి ఇతర బ్యాటర్ల నుంచి సహకారం లభించకపోవడంతో పాక్ ఏ దశలోనూ టార్గెట్‌ను ఛేదించేలా కనిపించలేదు. చివరకు పాక్ 18 ఓవర్లలో 114 పరుగులకు ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో అక్షర్, బుమ్రా, వరుణ్, హార్దిక్ రెండేసి వికెట్లు పడగొట్టారు. తిలక్, కుల్దీప్ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు. కాగా, టీ-20 ప్రపంచకప్‌లలో పాక్‌పై భారత్‌కు ఇది ఎనిమిదో విజయం. పాక్ మాత్రం ఇప్పటికి ఒక్కసారే గెలుపొందింది.

# వలీని త్వరలోనే కలుస్తా..



**అమరావతి, ఫిబ్రవరి 15 క్రైమ్ కౌంటర్ న్యూస్):** కర్నూలుకు చెందిన కోవా బన్ వ్యాపారి వలీకి మంత్రి లోకేశ్ మద్దతుగా నిలిచారు. త్వరలోనే ఆయనను కలిసి, కోవా బన్ రుచి చూస్తానని 'ఎక్స్' వేదికగా తెలియజేశారు. 'డియర్ వలీ... మీరు ఇలాంటి పరిస్థితిని ఎదుర్కోవాల్సి రావడం బాధ కలిగించింది. సామరస్యం, పరస్పర గౌరవం, సోదరభావం కోసం ఎల్లప్పుడూ నిలబడే మన తెలుగు సమాజంలో ఇటువంటి విభజన, మతపరమైన ప్రవర్తనకు చోటు లేదు. నేను త్వరలోనే మిమ్మల్ని కలుస్తాను. మీరు తయారు చేసే కోవా బన్‌ను రుచి చూసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను. మేం మీకు అండగా నిలబడతాం' అని లోకేశ్ ఎక్స్‌లో పోస్టు చేశారు. కర్నూలు చెందిన చిరు వ్యాపారి వలీ.. ఇటీవల మేడారం జాతరలో కోవా బన్‌లు అమ్ముతుండగా.. ఓ యూట్యూబ్ చానల్ నిర్వాహకుడు అతని వద్దకు వెళ్లి కోవా బన్ నాణ్యతపై ప్రశ్నించాడు. ఏదో కల్తీ చేసి ఉంటావంటూ అనుమానాలు వ్యక్తం చేశాడు. ఆధార్ కార్డు చూపించాలని, పేరు చెప్పాలని ఒత్తిడి చేస్తూ.. ఆ చిరు వ్యాపారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడాడు. అయితే.. తాను అమ్మే బన్ నాణ్యమైనదేనని నిరూపించుకోవడానికి.. ఆ చిరు వ్యాపారి నిస్సహాయ స్థితిలోనే దాన్ని తిని చూపించాల్సి వచ్చింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో కోవా బన్ వ్యాపారికి రాజకీయ పార్టీల నుంచి కూడా మద్దతు లభిస్తోంది.

# కాంగ్రెస్ వల్లే ప్రమాదంలో దేశభద్రత



**గువాహటి, ఫిబ్రవరి 15 క్రైమ్ కౌంటర్ న్యూస్):** దేశాన్ని సుదీర్ఘకాలం పాలించిన కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలు, భయం, అభద్రతాభావంతో దేశ భద్రత ప్రమాదంలో పడిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ విమర్శించారు. ఈశాన్య రాష్ట్రాల్లో ముఖ్యంగా అస్సాంలోకి పొరుగు దేశాల నుంచి చొరబాట్లను ఆ పార్టీ ప్రోత్సహించిందని ఆరోపించారు. వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న అస్సాంలో ప్రధాని మోదీ శనివారం పర్యటించారు. రోజంతా సాగిన ఈ పర్యటనలో దాదాపు రూ.5,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈశాన్య రాష్ట్రాల్లోనే తొలి ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ (ఈఎల్ఎ?ఫ)ను ప్రారంభించారు. మోదీ ప్రయాణించిన సీ-130జే విమానం నేరుగా ఆ రన్‌వే పైనే దిగటం విశేషం. అనంతరం గువాహటిలో ఏర్పాటు చేసిన సభలో ప్రధాని ప్రసంగించారు. 'ముస్లింలీగ్ వల్ల నాడు దేశవిభజన జరిగింది. కానీ నేడు ఎంఎంసీ (మావోయిస్టు, ముస్లిం, కాంగట?(స)లు తయారయ్యాయి. వీటిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. చొరబాటుదారులను కాంగ్రెస్ కాపాడుతోంది. బీజేపీ మాత్రం అక్రమ చొరబాట్లకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలని కృతనిశ్చయంతో ఉంది. అస్సాంకు వచ్చే ఐదేళ్లు చాలా ముఖ్యమైన సమయం. కాంగ్రెస్ గతంలో అధికారంలో ఉన్నప్పటికంటే గత పదేళ్లుగా అధికారం లేకపోవటం వల్ల మరింత ప్రమాదకరంగా మారింది' అని ఆరోపించారు. కాగా, అస్సాం

2 లో

## ఏపీ బడ్జెట్‌ను 360 సమతుల్య గ్రోత్ మోడల్‌గా అభివర్ణించిన పవన్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రశంసలు కురిపించారు. రూ.3,32,205 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ బడ్జెట్, రాష్ట్రాన్ని 360 డిగ్రీల కోణంలో సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు బలమైన పునాది వేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షిస్తున్న 'వికసిత్ భారత్ 2047'లో ఏపీని కీలక భాగస్వామిని చేస్తుందని, 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యాన్ని చేరుకునేలా నడిపిస్తుందని పవన్ కల్యాణ్ ఒక





### ఎన్టీఆర్ ట్రస్ట్‌కు చంద్రబాబు

## శుభాభినందనలు

**అమరావతి, ఫిబ్రవరి 15 క్రైమ్ కౌంటర్ న్యూస్):** టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ ఆశయాలను, సేవలను కొనసాగించేలా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ప్రస్థానం సాగుతోందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ట్రస్ట్ స్థాపించి ఫిబ్రవరి 15తో 29 సంవత్సరాలు పూర్తి చేసుకుని, 30వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ట్రస్ట్ తరపున సేవలందిస్తున్న వారికి సీఎం శుభాకాంక్షలు తెలిపారు. విద్య, వైద్యం, రక్తదానం, విపత్తులో సాయం వంటి కార్యక్రమాలతో ట్రస్ట్ సమాజంపై తిరుగులేని ముద్ర వేసిందన్నారు. తలసీమియా వ్యాధిగ్రస్త చిన్నారులకు నిరంతరం సేవలందించడంలో ఎన్టీఆర్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అసామాన్యం అన్నారు. అత్యంత సమర్థవంతమైన సేవలను ఇచ్చే సంస్థగా ట్రస్ట్‌ను నడుపుతున్న ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ భువనేశ్వరికి, వారి బృందానికి అభినందనలు తెలిపారు.

## ఏపీ బడ్జెట్‌ను 360లో సమతుల్య గ్రోత్ మోడల్‌గా అభివర్ణించిన పవన్

ప్రకటనలో తెలిపారు. ఈ బడ్జెట్ ఒక సమతుల్య గ్రోత్ మోడల్‌గా రూపుదిద్దుకుందని పవన్ కల్యాణ్ కొనియాడారు. గ్రామం నుంచి గ్లోబల్ స్థాయి వరకు విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, యువత, మహిళా సాధికారత, సాంకేతికత వంటి అన్ని రంగాలను ముందుకు తీసుకెళ్లేలా ఈ బడ్జెట్ ఉందని అన్నారు. సంక్షేమంతో కూడిన అభివృద్ధి ఫలాలను సమాజంలోని అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యతతో అందించాలనే లక్ష్యం ఇందులో స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు ఏకంగా రూ. 22,942 కోట్లు కేటాయించడం శుభపరిణామమని పవన్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో గ్రామాలే కీలకమనే విషయాన్ని ఎన్డీయే ప్రభుత్వం మరోసారి చాటిచెప్పిందని తెలిపారు. ఈ కేటాయింపులతో గ్రామీణ మౌలిక సదుపాయాలు, రహదారుల నిర్మాణం, ఇంటింటికీ సురక్షిత తాగునీటి సరఫరా, ఉపాధి అవకాశాల కల్పనతో పాటు స్థానిక పాలనను బలోపేతం చేసి గ్రామాల ఆర్థిక పరిపుష్టికి దోహదపడతాయని వివరించారు. అదేవిధంగా పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖకు రూ. 714 కోట్లు కేటాయించడం ద్వారా 'హరిత ఆంధ్రప్రదేశ్' లక్ష్య సాధన పట్ల ప్రభుత్వ నిబద్ధత స్పష్టమవుతోందని పవన్ కల్యాణ్ తెలిపారు. 2030 నాటికి 37 శాతం, 2047 నాటికి 50 శాతం గ్రీన్ కవర్ సాధించే దిశగా ఈ నిధులు ఉపయోగపడతాయని, అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణకు మరింత చేయూత లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమగ్ర బడ్జెట్‌ను రూపొందించిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడులకు ఆయన మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు.

## కాంగ్రెస్ వల్లే ప్రమాదంలో దేశభద్రత

వరకు వచ్చిన ప్రధాని మోదీ.. 2023 నుంచి జాతుల ఘర్షణతో నలిగిపోతున్న మణిపూర్‌లో కూడా పర్యటించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది.

బ్రహ్మపుత్రపై వంతెన


గువాహటిని, ఉత్తర గువాహటిని కలుపుతూ రూ. 3,030 కోట్లతో బ్రహ్మపుత్ర నదిపై నిర్మించిన ఆరు వరుసల వంతెనను ప్రధాని శనివారం ప్రారంభించారు. వంతెనపై కాసేపు నడిచారు. దీనిని కుమార్ భాస్కర్ వర్మ సేతు అని పిలుస్తున్నారు. ఇది ఈశాన్య రాష్ట్రాల్లో మొదటి ఎక్స్‌ట్రాడోస్డ్ ప్రెస్ స్ట్రెస్డ్ కాంక్రీట్ (పీఎ?సీ) వంతెన. ఈ రకం వంతెనలను బలమైన ఉక్కు తీగలతో బిగించి భూకంపాలను తట్టుకొనేలా నిర్మిస్తారు. గువాహటిలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)ను కూడా ప్రధాని ప్రారంభించారు. ఇటు బంగ్లాదేశ్ నుంచి అటు చైనా నుంచి ఈశాన్య రాష్ట్రాలకు ప్రమాదం పెరుగుతున్న నేపథ్యంలో ఆ ప్రాంతంలో భారత్ ఓ చరిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించింది. ఈశాన్య రాష్ట్రాల్లోనే తొలి ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ (ఈఎల్ఎ?ఫ)ని ప్రధాని నరేంద్రమోదీ అస్సాంలోని మోరన్‌లో శనివారం ప్రారంభించారు. వాయుసేనకు చెందిన సీ130జే విమానంలో ఆయన స్వయంగా ఆ ఈఎల్ఎ?ఫపై దిగారు. దీనిని 37వ (ఎన్‌హెచ్ 127) నంబర్ జాతీయ రహదారిపై మోరన్ బైప్ష?సలో నిర్మించారు. సాధారణ సమయంలో ఇది హైవేగా ఉపయోగపడుతుంది. అత్యవసర సమయంలో రన్‌వేగా వాడుకుంటారు. ఇది చైనా సరిహద్దుకు 300 కిలోమీటర్ల దూరంలోనే ఉండటం గమనార్హం. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు ఏర్పడినప్పుడు వాయుసేన యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, సరుకు రవాణా విమానాలు అత్యవసరంగా దిగేందుకు దీనిని వాడుకుంటారు. ప్రధాని ప్రారంభించిన తర్వాత వాయుసేనకు చెందిన రఫేల్, సుఖోయ్, తేజస్ యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు ఇక్కడ విన్యాసాలు నిర్వహించాయి. రూ. 100 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ స్ట్రెచ్ 4.2 కిలోమీటర్ల పొడవు ఉంది. దీనిని సివిల్, మిలిటరీ అవసరాల కోసం వినియోగించుకొనేలా నిర్మించారు. 40 టన్నుల యుద్ధ విమానాలు, 74 టన్నుల రవాణా విమానాలు ఈ రన్‌వేపై తేలిగ్గా టేకాఫ్ కాగలవు.

## సంత్ సద్గురు శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287 జయంతి ఉత్సవాలు



(క్రైమ్ కౌంటర్ )(నాయక్) (బెల్లంకొండ) మండలం న్యూచిట్యాల గ్రామంలో లంబాడీల ఐక్యవేదిక పల్నాడు జిల్లా అధ్యక్షులు భూక్యా రామాంజనేయులు నాయక్ ఆధ్వర్యంలో భోగ్ బండారు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బాణావత్ ప్రసాద్ నాయక్, భూక్యా అర్జున నాయక్, బాణావతు రామాంజనేయులు నాయక్, భూక్యా రామాంజనేయులు నాయక్, గ్రామ పెద్దలు యువత తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ : అమరేశ్వరుడి పవిత్ర పుణ్యక్షేత్రం అమరావతి గ్రామంలో శివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా మొదలైనాయి. రాబోయే మూడు రోజులు అమరావతి గ్రామంలో ఘనంగా నిర్వహిస్తారు. రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు అందుకుంటున్నారు. ఆలయాన్ని విద్యుత్ కాంతులతో భారీ లైటింగ్ తో అలంకరించారు భక్తులు ఆదివారం నుండి పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు.

## కొండా మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం : తాడికొండ గ్రామంలో, మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి కొండమల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ . అనంతరం అరుణాచల జ్యోతిని వెలిగించి భక్తిని చాటారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ప్రభుత్వం నిధులు కేటాయింపు పై హర్షం.!



(బెల్లంకొండ )( క్రైమ్)కౌంటర్)( నాయక్) బంజారాల ఆధ్యాత్మిక మార్గదర్శకుడు, పరిరక్షకుడు ధర్మరక్షకుడు, సంత్ సేవాలాల్ జయంతి వేడుకల నిర్వహణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 50 లక్షలు నిధులు మంజూరు చేసినందుకు టిడిపి సీనియర్ నాయకులు న్యూ చిట్యాల మాజీ సర్పంచ్ ఎన్. హనుమంతు నాయక్ కూటమి ప్రభుత్వానికి సీఎం నారా చంద్రబాబు నాయుడుకి శనివారం ఒక ప్రకటన ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. హనుమంతు నాయక్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించేందుకు నిర్ణయించటం అభినందనీయమన్నారు. బంజారాల పై రాష్ట్ర ప్రభుత్వానికి ప్రేమ, గౌరవం ఉందనటానికి ఇది ఒక నిదర్శనం అన్నారు.

## అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ : మహా శివరాత్రి సందర్భంగా అమరావతి అమరలింగేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తులకోసం కమ్మ జనసేవా సంఘం, కాపు సేవా సంఘం, ఆర్యవైశ్య సంఘాలు మరియు ఇతరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ఆదివారం ప్రారంభించారు



పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ . ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు జానీ,, మండల పార్టీ అధ్యక్షులు మంచినేని రాజా, అత్తలూరు సొసైటీ చైర్పర్సన్ నాగోతు నాగర్జున, పెద్ది పోయిన భూషా యాదవ్, మరియు ఇంకా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఆదోని జిల్లా ఏర్పాటు చేసే దాకా పోరాటం



క్రైమ్ కౌంటర్ న్యూస్): ఆదోని అగ్రికల్చర్, ఫిబ్రవరి 15 పశ్చిమ ప్రాంత ఐదు నియోజకవర్గాలని కలిపి ఆదోని జిల్లాగా ప్రకటించే వరకు పోరాటం కొనసాగిస్తామని జిల్లా సాధన జేఏసీ నాయకులు కృష్ణమూర్తి గౌడ్, కోదండ, ఆడజన రాజ్య అ?ధికార సమైక్య జిల్లా కన్వీనర్ పగడాల జయమ్మ అన్నారు. ఆదోని జిల్లా సాధనలో మేము సైతం అంటూ ప్రకాష్ నగర్, భాస్కర్ రెడ్డి నగర్, కల్లుబావికి చెందిన మహిళలు ఆదివారం దీక్షలో కూర్చున్నారు. వారు మాట్లాడుతూ పల్లెలు ఏటా ఉపాధి కోసం లక్షల మంది వలస వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరువు శాశ్వత నివారణకు సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాలని స్థానికంగా పరిశ్రమల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వెనుకబడి అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పశ్చిమ ప్రాంతం అభివృద్ధి ప్రత్యేక జిల్లాతోనే సాధ్యమని అన్నారు.

## మదనపల్లె అల్లనేరేడుకు జీఐ ట్యాగు గుర్తింపునకు దరఖాస్తు



క్రైమ్ కౌంటర్ న్యూస్): ఫిబ్రవరి 15 మదనపల్లె అల్లనేరేడుకు మంచి గుర్తింపు ఉంది. వీటికి జీఐ ట్యాగు గుర్తింపునకు దరఖాస్తు చేసినట్లు మండలంలోని డీమ్డ్ టు బీ మిట్స్ యూనివర్సిటీ వీసీ యువరాజ్ తెలిపారు. ఆదివారం కళాశాలలో ఆయన మీడియాతో మాట్లాడుతూ మదనపల్లెలోని మిట్స్-ఐపీఎ?ఫసీ మద్దతుతో శ్రీదేవి జామున్ సొసైటీతో కలిసి జిఐ ట్యాగ్ కోసం చెన్నైలోని సూచికల రిజిస్ట్రీ ఐపీఆర్ కార్యాలయంలో అధికారకంగా దరఖాస్తు చేసినట్లు వివరించారు. దీంతో మదనపల్లె అల్లనేరేడుకు ప్రత్యేక గుర్తింపుతో పాటు అంతర్జాతీయ మార్కెటింగ్‌కు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ప్రో ఛాన్సులర్ ధ్వారకనాథ్, డీన్‌లు తులసీరామ్‌నాయుడు, శివయ్య, రవీంద్ర పాల్గొన్నారు.


# అమరేశ్వర స్వామిని దర్శించుకున్న కృష్ణ తేజ, జ్యోతి బస్






క్రైంకౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ : మహాశివరాత్రి పండుగ సందర్భంగా అమరావతి గ్రామంలోని అమరేశ్వర స్వామిని ఆదివారం దర్శించి స్వామి దీవెనలు అందుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ కమిషనర్ మరియు రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఓఎస్డి, ఐఏఎస్ కృష్ణ తేజ . మరియు ఉమ్మడి గుంటూరు జిల్లాల జడ్పీ సీఈవో జ్యోతిబసు . ఈ సందర్భంగా ఆలయ ఈవో రేఖా మాట్లాడుతూ భక్తులకు దర్శన ఏర్పాట్లు మరియు అధికారులకు దర్శన ఏర్పాట్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని ప్రజలకు ఎవరికి ఇబ్బంది కలుగకుండా చూస్తున్నామన్నారు. స్వామి వారి దీవెనలు ప్రజలందరి మీద ఉండాలని కృష్ణ తేజ, జ్యోతిబసు కోరుకున్నారు.

# క్రైంకౌంటర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఈవో రేఖ





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ : అమరావతి అమరేశ్వర స్వామి దేవాలయ ఎగ్జిక్యూటివ్ అధికారి రేఖ క్రైమ్ కౌంటర్ తెలుగు దినపత్రిక 2026 నూతన క్యాలెండర్ ను ఆదివారం ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పాత్రికేయులు పనిచేయాలని సమాజంలో సమస్యలు అధికారులు దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. జర్నలిజం గౌరవప్రదమైన వృత్తిగా ప్రభుత్వంలో నాలుగో స్తంభంగా ఉన్నదని తెలియజేశారు . జర్నలిస్టుల పట్ల తమకు ఎల్లప్పుడు గౌరవం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ క్రైమ్ కౌంటర్ ఇన్చార్జి కోటేశ్వరరావు అమరేశ్వర ఆలయ ట్రస్టు సభ్యులు ఆల వీరబాబు తదితరులు పాల్గొన్నారు .

# అమరలింగేశ్వర స్వామిని దర్శించుకున్న పెదకూరపాడు ఎమ్మెల్యే ప్రవీణ్





క్రైంకౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ : మహా శివరాత్రి సందర్భంగా అమరావతిలో అమరలింగేశ్వర స్వామిని దర్శించుకున్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ .ఆలయంలో వేదమంత్రాల మధ్య ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే.ఆలయంలో భక్తుల కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే ఈకార్యక్రమంలో ఆలయ ఈవో రేఖ జిల్లా పార్టీ అధ్యక్షులు జానీ, మండల పార్టీ అధ్యక్షులు మంచినేని రాజా, ఎమ్మెల్యే తోడల్లుడు భాష్యం శంకర్ , రామ్మోహన్రావు, అలా వీరబాబు, పెద్ది పోయిన భూషయ్య యాదవ్, నాయకులు కామిరెడ్డి నవీన్, గురు విష్ణు, మరియు ఇంకా ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్య మృతి



క్రైమ్ కౌంటర్ న్యూస్): విజయవాడ, ఫిబ్రవరి 15 విజయవాడలో ప్రముఖ వ్యాపారవేత్త, మాజీ ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్య(96) ఆదివారం కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆయన దుర్గాపురంలోని స్వగృహంలో ఉదయం 11 గంటలకు తుదిశ్వాస విడిచారు. ప్రస్తుత పల్నాడు జిల్లాలోని రెంటచింతల మండలం తుమ్మకోట గ్రామంలో వెంకయ్య జన్మించారు. 1991లో గాంధీనగర్‌లో ఐలాపురం పేరుతో హోటల్‌ను నిర్మించారు. అప్పటి నుంచి ఆతిథ్యరంగంలో స్థిరపడ్డారు. వెంకయ్య తొలి నుంచి కాంగట?స్రకు వీరాభిమాని. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొన్నప్పటి నుంచి ఆ పార్టీలోనే చివరి వరకు కొనసాగారు. 2004లో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఉమ్మడి కృష్ణాజిల్లా నుంచి స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. రెండేళ్ల తర్వాత రిటైరయ్యారు. అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రెండోసారి ఎమ్మెల్సీ అవకాశం ఇచ్చారు. మళ్లీ స్థానిక సంస్థల కోటాలో మండలికి ఎన్నికయ్యారు. కాగా, వెంకయ్య మృతికి ఏపీ సీఎం చంద్రబాబు, సీపీఐ నేత కె.నారాయణ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. వెంకయ్య మృతదేహాన్ని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఆర్టీఐ మాజీ కమిషనర్లు రమణకుమార్, కట్టా జనార్దన్, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ దర్శించినివాళు లర్పించారు.

# హరహర మహాదేవ

**శివరాత్రి సందర్భంగా భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు**

**జిల్లా వ్యాప్తంగా మార్మోగిన శివనామస్మరణ**

**భక్తిప్రపత్తులతో జాగరణ చేసిన నగర వాసులు**

**తీరంలో సముద్ర స్నానాలతో పునీతం**



క్రైమ్ కౌంటర్ న్యూస్): విశాఖపట్నం, ఫిబ్రవరి 15 మహాశివరాత్రి సందర్భగా ఆదివారం జిల్లా వ్యాప్తంగా శైవక్షేత్రాలు కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు తరలివచ్చి శివనామస్మరణతో ఆలయ పరిసరాలను మార్మోగించారు. టీఎస్ఆర్ సేవాపీఠం ఆధ్వర్యంలో ఆర్కేబీచ్‌లో 41వ మహాకుంభాభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించారు. 1.08 కోట్ల శివలింగాలకు మాజీ ఎంపీ సుబ్బరామిరెడ్డి ప్రత్యేక అభిషేకాలు చేశారు. భక్తులతో స్వయంగా పవిత్రజలాలు, పండ్లరసాలు, పాలతో అభిషేకం చేయించారు. భక్తులకు రుద్రాక్షలు, పసుపుతాళ్లను అందజేశారు. నక్కవానిపాలెంలోని ఉమారామలింగేశ్వరాలయం, పీతలవానిపాలెం శివాలయం, శంకరమఠంరోడ్డులోని ఉమారామలింగేశ్వర ఆలయం, భీమిలి భ్రమరాంబికా సహిత చోడేశ్వర ఆలయం, శ్రీకాత్యాయిని సహిత భీమేశ్వరాలయం, నేరేళ్లవలసలోని ఉగ్రనరసింహాలయం, రామాటాకీస్ సమీపంలోని కాశీవిశ్వేశ్వరాలయం, పెదగదిలి, వేపగుంటలోని శివాలయాలతోపాటు ప్రముఖ క్షేత్రాలన్నీ భక్తులతో కిటకిలాడాయి. ఎండాడలో బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో త్రిమూర్తి శివజయంతి మహోత్సవం నిర్వహించి భక్తులకు అభిషేక లింగం, సహస్రలింగ దర్శనం కల్పించారు. కైలాసగిరిపై కైలాసనా?థుని ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. బీచ్‌రోడ్డు గాదిరాజుప్యాలెస్‌లో దివ్యబాబాజీ సుషుమ్నక్రియా యోగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శివునికి పూజలు చేశారు. శివరాత్రి జాగరణ చేసేవారంతా సోమవారం తెల్లవారుజామున సముద్రస్నానాలు ఆచరించేందుకు తీరానికి భారీగా తరలివస్తారు. ఈ నేపథ్యంలో జీవీఎంసీ, పోలీస్ అధికారులు ఆదివారం పలు ప్రాంతాల్లో ఏర్పాట్లను నిశితంగా పరిశీలించారు.

# అబ్బురపరిచిన విన్యాసాలు

క్రైమ్ కౌంటర్ న్యూస్): సాగరతీరం ఆదివారం సాయంత్రం రణరంగాన్ని తలపించింది. యుద్ధ విమానాల హోరు, బాంబుల మోతతో హోరెత్తించిన ఎయిర్‌క్రాఫ్టులు, రయ్యిమంటూ దూసుకెళ్లిన హెలికాప్టర్లు, దట్టమైన పొగ మధ్యలో నుంచి జెట్‌స్పీడ్‌తో దూసుకెళ్లిన యుద్ధ ట్యాంకర్లతో ఆర్కే బీచ్ యుద్ధ వాతావరణాన్ని తలపించింది. అప్పటివరకు బీచ్ రోడ్డులో వివిధ కార్యకలాపాల్లో మునిగితేలిన సందర్శకులు ఒక్కసారిగా బాంబులమోత, యుద్ధ విమానాలతో హోరుతో ఆందోళనకు గురయ్యారు. ఆ తరువాత విషయం తెలుసుకుని కుదుటపడ్డారు. అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూలో భాగంగా ఆదివారం సాయంత్రం 5.30 గంటల నుంచి ఆరు గంటల వరకు ఆర్కే బీచ్ తీరంలో ఇండియన్ నేవీ ఆధ్వర్యంలో రిహార్సల్స్ జరిగాయి. ఇండియన్ నేవీకి చెందిన యుద్ధ విమానాలు, ట్యాంకులు, హెలీకాప్టర్లు, యుద్ధ నౌకలు ప్రదర్శనలో పాల్గొన్నాయి. యుద్ధ సమయాల్లో శత్రుమూకలను ఎలా ఎదుర్కొంటామో నగర ప్రజల కళ్లకు కట్టినట్టు సిబ్బంది విన్యాసాలు చేసి చూపించారు. ప్రధానంగా నేవీ విమా నాలు శత్రు దేశాల స్థావరాలపై బాంబులు జార విడిచే తీరు,హెలికాప్టర్ల సాయంతో సంద్రంలో చిక్కుకున్న కమెండోలను రక్షించే విధానం, యుద్ధ ట్యాంకర్లతో శత్రుస్థావ రాలపై విరుచుకుపడే వైనాన్ని చూపించారు. దేశ ఖ్యాతిని అంతర్జాతీయస్థాయిలో ఇనుడింపజేసేలా నేవీ సిబ్బంది చేసిన క్లిష్టతరమైన విన్యాసాలు సందర్శ కులను సంభ్రమాశ్చర్యానికి గురిచేశాయి. ప్రధానంగా జాతీయ పతాకాలతో నేవీ హెలికాప్టర్ల విన్యాసాలు అదరహో అనిపించాయి. యుద్ధట్యాంకులతో వచ్చిన నేవీ సిబ్బంది అధికా రులకు అభివాదం చేసి, నేవీ శక్తి సామర్థ్యాలను ప్రజలకు ప్రస్ఫుటింపజేశాయి.

తూర్పు నౌకాదళం విశాఖలో నిర్వహించే ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్)కు ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. ఈ నెల 19న ఆర్కే బీచ్‌లో ఐఎఫ్ఆర్‌లో భాగంగా పెద్దఎత్తున విన్యాసాలను నిర్వహించనున్నారు. వీటిని తిలకించేందుకు నగరవాసులతో పాటు ప్రము ఖులు హాజరుకానున్నారు దీంతో అతిథులు, అధికారులు, నగరవాసులు వీక్షించేందుకు అనుగుణంగా గ్యాలరీలు నిర్మిస్తున్నారు. మిగిలిన పనులు శరవేగంగా సాగు తున్నాయి. ఐఎఫ్ఆర్‌లో భాగమయ్యేందుకు ఇప్పటికే వివిధ దేశాల నేవీ యుద్ధ నౌకలు, సబ్ మెరైన్లు విశాఖకు చేరుకుంటున్నాయి. తీరానికి దగ్గరగా చేరడంతో వాటిని తిలకించేందుకు నగరవాసులు ఆసక్తి చూపిస్తున్నారు. ఇకపోతే, ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్), మిలాన్-2026లో భాగంగా ఆదివారం మిలాన్ విలేజ్‌ను తూర్పు నౌకాదళ వైస్ అడ్మిరల్ సంజయ్ భళ్లా ప్రారంభించారు.



## సినిమా



# ఉదయ్ కిరణ్ భార్య ఇప్పుడు ఎలా ఉందో.? ఏం చేస్తుందో తెలుసా.?

ఎంతోమంది హీరోలు తెలుగులో సినిమాలు చేసి ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. యంగ్ హీరోలు కొత్త కొత్త సినిమాలతో రాణిస్తున్నారు. కొంతమంది హీరోలు. అయితే ఒకప్పుడు స్టార్ హీరోలు అవుతారు అనుకున్న వారు ఊహించని ఫ్లాప్ లతో కనిపించకుండా పోయారు. కథల ఎంపికలో తప్పటడుగు వేయడంలోనో.. లేక మరో కారణంతోనో చాలా మంది హీరోల సినిమాలు ఫ్లాప్ అయ్యాయి. ఉదయ్ కిరణ్ కెరీర్ కూడా అలానే జరిగింది. తక్కువ సమయంలో స్టార్ హీరోగా ఎదిగాడు ఉదయ్ కిరణ్. తేజ దర్శకత్వంలో 2000 సంవత్సరంలో వచ్చిన చిత్రం అనే సినిమాతో హీరోగా పరిచయం అయ్యాడు ఈ హీరో. తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సొంతం చేసుకున్నాడు ఉదయ్ కిరణ్..తొలి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకొని అందరి దృష్టిని ఆకర్షించాడు. ఆ తర్వాత వరుసగా సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు ఉదయ్ కిరణ్. తేజ దర్శకత్వం వహించిన చిత్రం సినిమా తర్వాత నువ్వు నేను, మనసంతా నువ్వే, కలుసుకోవాలని, శ్రీరామ్, హోలీ, నీ స్నేహం లాంటి సినిమాలతో వరుస విజయాలను అందుకున్నాడు ఉదయ్ కిరణ్. అదే సమయంలో విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ను సొంతం చేసుకున్నాడు ఉదయ్. అయితే ఊహించని విధంగా ఉదయ్ సినిమాలు వరుసగా ఫ్లాప్ అవుతూ వచ్చాయి. వరుసగా ఫ్లాప్స్ రావడంతో ఉదయ్ కిరణ్ డైలమాలో పడ్డారు. తెలుగులోనే కాదు తమిళ్ లోనూ సినిమా చేసి అదృష్టాన్ని పరీక్షించుకున్నాడు. అక్కడ పోయి అనే సినిమాతో తమిళ్ ఇండస్ట్రీలోకి కూడా అడుగు పెట్టాడు ఉదయ్ కిరణ్.అయితే వరుస ఫ్లాప్ లు రావడంతో ఉదయ్ కిరణ్ కెరీర్ ఆందోళల్లో పడింది. చేసిన సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టడంతో ఆయనకు అవకాశాలు తగ్గుతూ వచ్చాయి. ఆ తర్వాత ఉదయ్ కిరణ్ విషితను వివాహం చేసుకున్నాడు. ,వీరి వివాహం గ్రాండ్ గా జరిగింది. సినీ సెలబ్రెటీలు కూడా వీరి వివాహానికి హాజరయ్యారు. పెళ్లి తర్వాత ఈ ఇద్దరూ చాలా సంతోషంగా గడిపారు. పెళ్లి తర్వాత ఆయనకు అవకాశాలు తగ్గడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఉదయ్. భార్య జాబ్ చేస్తుండటంతో ఆయన ఇంట్లో ఖాళీగా ఉండే పరిస్థితి ఏర్పడింది. చివరకు ఆయన మనస్తాపంతో ఆత్మహత్య చేసుకొని కన్నుమూశారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు ఉదయ్. ఆయన మరణంతో ఫ్యాన్స్ ఆందోళనకు గురయ్యారు. ఇప్పటికి ఆయన ఫ్యాన్స్ ఉదయ్ ను మిస్ అవుతున్నారు. అయితే ఉదయ్ కిరణ్ భార్య విషిత ఇప్పుడు ఏం చేస్తుందో తెలుసా..? ఆమె ఇప్పుడు ఎక్కడ ఉన్నారు.? ఏం చేస్తున్నారాని కొందరు నెటిజన్స్ ఆరా తీస్తున్నారు. విషిత ఇప్పుడు సాఫ్ట్ వేర్ జాబ్ చేస్తుంది. ఉదయ్ కిరణ్ మరణం తర్వాత ఆమె మరో వివాహం చేసుకోలేదు. జాబ్ చేసుకుంటూ జీవితాన్ని కొనసాగిస్తున్నారు విషిత.





# ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ నీరు తాగితే శరీరంలో జరిగే అద్భుతాలివే..

మన వంటిల్లే ఒక అద్భుతమైన ఔషధాల గని అని పెద్దలు చెబుతుంటారు. ఆ మాట అక్షర సత్యమని నిరూపించే అతిముఖ్యమైన ద్రవ్యం వెల్లుల్లి నీరు. సాధారణంగా వెల్లుల్లిని కూరలకు రుచి కోసం వాడతాం.. కానీ ప్రతిరోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఒక గ్లాసు వెల్లుల్లి నీటిని తాగితే శరీరంలో ఎలాంటి విప్లవాత్మక మార్పులు వస్తాయో తెలుసా? మీ రోగనిరోధక శక్తిని రెట్టింపు చేయడం నుంచి గుండెను పదిలంగా ఉంచడం వరకు.. ఈ చిన్న అలవాటు ఒక నేచురల్ షీల్డ్‌లా పనిచేస్తుంది. అసలు వెల్లుల్లి నీటిలో ఉన్న ఆ మ్యాజిక్ ఏంటి..? బరువు తగ్గాలనుకునే వారు, బీపీతో ఇబ్బంది పడేవారు దీనిని ఎందుకు అమృతంలా భావిస్తారు? వంటింటి వైద్యంలోని ఈ అద్భుత రహస్యాలు, వెల్లుల్లి నీటిని పర్‌ఫెక్ట్‌గా ఎలా తయారు చేసుకోవాలో తెలుసుకోవడం చాలా ముఖ్యం.

వెల్లుల్లి నీటితో కలిగే 6 అద్భుత ప్రయోజనాలు

ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ

వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ అనే సమ్మేళనం ఒక నేచురల్ యాంటీ బయాటిక్‌లా పనిచేస్తుంది. ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచి వైరస్‌లు, బ్యాక్టీరియా, ఫంగల్ ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని రక్షిస్తుంది. తరచుగా జలుబు, దగ్గుతో బాధపడేవారికి ఇది గొప్ప ఉపశమనం.

గుండె పదిలం -- బీపీ నియంత్రణ

రక్తపోటు సమస్యతో బాధపడేవారికి వెల్లుల్లి నీరు ఒక వరప్రసాదం. ఇది రక్త నాళాలను వ్యాకోచింపజేసి, రక్త ప్రసరణను సులభతరం చేస్తుంది. అంతేకాకుండా శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండెపోటు వచ్చే ప్రమాదాన్ని అడ్డుకుంటుంది.వెయిట్ లాస్ -- మెటబాలిజం పెరుగుదల

బరువు తగ్గాలని ప్లాన్ చేస్తున్నారా? అయితే మీ డైట్‌లో వెల్లుల్లి నీటిని చేర్చుకోండి. ఇది శరీరంలోని జీవక్రియను వేగవంతం చేసి, అదనపు కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది.

జీర్ణక్రియ మెరుగుపడుతుంది

కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలకు వెల్లుల్లి నీరు చెక్ పెడుతుంది. ఇది ప్రేగులలోని హానికరమైన వ్యర్థాలను తొలగించి జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది.

దృఢమైన ఎముకలు

వెల్లుల్లిలో కాల్షియం, మాంగనీస్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల సాంద్రతను పెంచి, వయసు పెరిగే కొద్దీ వచ్చే ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యల నుండి కాపాడుతాయి.

ఊపిరితిత్తుల ఆరోగ్యం


వెల్లుల్లిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు శ్వాసనాళాల్లోని వాపును తగ్గిస్తాయి. ఆస్తమా లేదా ఇతర శ్వాసకోస సమస్యలు ఉన్నవారికి ఇది శ్వాస తీసుకోవడాన్ని సులభతరం చేస్తుంది.

వెల్లుల్లి నీటిని ఎలా తయారు చేయాలి?

స్టెప్ 1: రెండు వెల్లుల్లి రెబ్బలను తీసుకుని పొట్టు తీసి, వాటిని కొద్దిగా దంచండి.

స్టెప్ 2: దంచిన వెల్లుల్లిని ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో కలపండి.

స్టెప్ 3: ఒక 5-10 నిమిషాలు అలాగే ఉంచి, ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ నీటిని త్రాగాలి.



# రోజంతా గోరువెచ్చని నీరు తాగితే ఏమవుతుంది..?

నీరు శరీర దాహాన్ని తీర్చడమే కాకుండా రక్తంలో కలిసిపోయి ప్రతి కణానికి ఆక్సిజన్‌ను సరఫరా చేసే జీవనాధారం. మానవ శరీరం 70 శాతం నీటితోనే నిర్మితమై ఉంటుంది. అయితే ఏ రకమైన నీరు ఎప్పుడు తాగాలి అనే విషయంలో చాలామందికి స్పష్టత ఉండదు. మన పూర్వీకుల నుండి వస్తున్న ఉదయం గోరువెచ్చని నీరు తాగే అలవాటు కేవలం సంప్రదాయం మాత్రమే కాదు అదొక అద్భుతమైన ఆరోగ్య ప్రక్రియ అని ఆయుర్వేదం చెబుతోంది.జీర్ణ అగ్నిని రగిలించే గోరువెచ్చని నీరు

ఆయుర్వేద శాస్త్రం ప్రకారం.. ఉదయాన్నే గోరువెచ్చని నీరు తాగడం వల్ల శరీరంలోని జీర్ణ అగ్ని యాక్టివేట్ అవుతుంది. ఇది శరీరంలోని కఫ దోషాన్ని సమతుల్యం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

గోరువెచ్చని నీటితో కలిగే టాప్ 4 ప్రయోజనాలు:

జీర్ణక్రియ మెరుగు: తిన్న ఆహారం త్వరగా జీర్ణం కావడానికి, మలబద్ధకం సమస్యను వదిలించడానికి ఇది చక్కటి పరిష్కారం.టాక్సిన్స్ తొలగింపు: శరీరం లోపల పేరుకుపోయిన హానికరమైన విష పదార్థాలను బయటకు పంపి, రక్తాన్ని శుద్ధి చేస్తుంది. బరువు తగ్గడం: క్రమం తప్పకుండా వేడి నీటిని తాగడం వల్ల శరీరంలో మెటబాలిజం రేటు పెరిగి, కొవ్వు కరగడానికి సహాయపడుతుంది.

శ్వాసకోశ సమస్యలకు చెక్: గొంతులో పేరుకుపోయిన కఫాన్ని వదులు చేసి, దగ్గు, జలుబు నుండి ఉపశమనాన్ని ఇస్తుంది. అధిక దాహం: విపరీతమైన డీహైడ్రేషన్ ఉన్నప్పుడు గోరువెచ్చని నీరు తాగితే శరీరంలోని తేమ మరింత తగ్గే అవకాశం ఉంది.

# ఏందిరా సామీ ఇది.

అభిషేక్ శర్మ అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యంత దారుణమైన పతనాన్ని ఎదుర్కొంటున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న టీ20 ప్రపంచ కప్ దానికి నిదర్శనంగా మారింది. ఖూాతో జరిగిన ప్రారంభ మ్యాచ్‌లో డకౌట్ అయిన అభిషేక్.. ఆదివారం కొలంబోలో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ ఇదే రిపీట్ చేశాడు. కెప్టెన్ సల్మాన్ ఆఘా పాకిస్తాన్ తరపున బౌలింగ్ దాడిని ప్రారంభించడంతో అభిషేక్ పై పాకిస్తాన్ పూర్తి ప్లాన్ తో వచ్చిందని అర్థమైంది. అతను వరుసగా రెండవ మ్యాచ్ లో నాలుగు బంతులు ఆడి డకౌట్ కావడంతో పాకిస్తాన్ ప్లాన్ అద్భుతంగా పనిచేసింది.గత 6 ఇన్నింగ్స్‌లలో అభిషేక్ శర్మకు ఇది 4వ డకౌట్. ఈ క్రమంలో అభిషేక్ శర్మ చాలా అవాంఛిత జాబితాలలోకి ఎంట్రీ ఇచ్చాడు. అలాగే కొన్ని మరపురాని రికార్డులను సాధించడం గమనార్హం.

టీ20 ప్రపంచకప్ లో మొదటి రెండు మ్యాచ్‌లలో డకౌట్ అయిన బ్యాటర్లు..

ఈ అవాంఛిత ఘనత సాధించిన మూడో ఆటగాడిగా అభిషేక్ నిలిచాడు. ఆశిష్ నెహ్రా, బంగ్లాదేశ్ కు చెందిన ఇమ్రుల్ కయేస్ లతో కలిసి అభిషేక్ తమ తొలి రెండు టీ20 ప్రపంచకప్ ఇన్నింగ్స్ లలో డకౌట్ గా ఔటైన బ్యాట్స్ మెన్ గా నిలిచాడు.ఈ భారత స్టార్ టీ20 ప్రపంచ కప్‌లో కేవలం రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. ఇంకా తన ఖాతా తెరవలేదు. పరుగుల ఖాతా కోసం వేచి చూస్తున్నాడు.

టీ20 ప్రపంచకప్‌లలో భారత్ తరపున అత్యధికంగా డకౌట్ అయిన ప్లేయర్లు..

ఆశిష్ నెహ్రా 3 డకౌట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. అభిషేక్ గౌతమ్ గంభీర్, రవీంద్ర జడేజా, విరాట్ కోహ్లీ, శివం దూబే వంటి వారి జాబితాలో రెండు డకౌట్లతో చేరాడు. ఈ జాబితాలో కూడా నెహ్రా అగ్రస్థానంలో ఉన్నాడు. టీ20 ప్రపంచ కప్‌లలో అత్యధికంగా డకౌట్ అయిన భారతీయుల జాబితాలో అభిషేక్ కొంతమంది స్టార్ పేయర్లతో కలిసి ఈ అవాంఛిత కంపెనీలోకి ప్రవేశించాడు.

టీ20ల్లో భారత్ తరపున ఓపెనర్లుగా అత్యధికంగా డకౌట్ అయిన ఆటగాళ్లు..

టీ20ల్లో ఓపెనర్‌గా రోహిత్ శర్మ 10 డకౌట్లు నమోదు చేయగా, అభిషేక్ శర్మ, సంజు సామ్సన్‌ను అధిగమించి టీ20ల్లో అత్యధిక డకౌట్లు (5) అయిన భారత బ్యాట్స్‌మన్‌గా సంయుక్తంగా రెండవ స్థానంలో నిలిచాడు.

భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ 10 డకౌట్లతో మొదటి స్థానంలో నిలిచాడు. అభిషేక్ మరచిపోయిన ఓపెనర్ కేఎల్ రాహుల్‌తో కలిసి ఇప్పుడు రెండవ స్థానాన్ని ఆక్రమించాడు.



# టీమిండియా ప్లేయింగ్ 11 నుంచి స్టార్ ప్లేయర్ ఔట్..

భారత్ వర్సెస్ పాకిస్తాన్ మధ్య టీ20 ప్రపంచ కప్ 2026 మ్యాచ్ కు కొన్ని గంటల సమయం మాత్రమే ఉంది. కానీ, మ్యాచ్ కు ముందు, భారత శిబిరం నుంచి కీలక వార్తలు వెలువడుతున్నాయి. ఈ మ్యాచ్ లో అర్ష్ దీప్ సింగ్ ఆడడని వార్తలు వినిపిస్తున్నాయి. భారత జట్టు అతని స్థానంలో కుల్దీప్ యాదవ్ కు అవకాశం ఇవ్వబోతోంది. ఇంకా, ప్లేయింగ్ ఎలెవన్ లో మరో మార్పు ఖాయం అని తెలుస్తోంది. సంజు శాంసన్ స్థానంలో అభిషేక్ శర్మ వచ్చాడు. అనారోగ్యం కారణంగా అభిషేక్ మునుపటి మ్యాచ్ కు దూరమయ్యాడు. కానీ, ఇప్పుడు ఫిట్ గా ఉన్నాడు. కానీ ప్రశ్న ఏమిటంటే.. అర్ష్ దీప్ సింగ్ ను ఎందుకు తప్పించారు..? అనే సంగతి తెలియాల్సి వచ్చింది.

అర్ష్‌దీప్ సింగ్ ఔట్.. భారత్, పాకిస్తాన్ జట్ల మధ్య మ్యాచ్ కొలంబోలో జరగనుంది. ఈ మ్యాచ్‌ను కవర్ చేస్తున్న జర్నలిస్టులు ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్‌కు ఈ మ్యాచ్‌లో అవకాశం ఇవ్వరని చెబుతున్నారు. కొలంబో స్పిన్ అనుకూల పరిస్థితులను పరిగణనలోకి తీసుకున్న తర్వాత, భారత జట్టు కుల్దీప్ యాదవ్‌కు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. పాకిస్తాన్‌పై కుల్దీప్ యాదవ్ ప్రదర్శన అద్భుతంగా ఉంది. పాకిస్తాన్‌పై అతను నిలకడగా వికెట్లు పడగొట్టిన సంగతి తెలిసిందే.

పాకిస్థాన్ పై కుల్దీప్ యాదవ్ ప్రదర్శన..

పాకిస్తాన్‌తో జరిగిన 9 మ్యాచ్‌ల్లో కుల్దీప్ యాదవ్ 23 వికెట్లు పడగొట్టాడు. అతను ఒకసారి 5 వికెట్లు, ఒకసారి పాకిస్తాన్‌పై 4 వికెట్లు పడగొట్టాడు. పాకిస్తాన్ బ్యాటర్స్ అతని వైవిధ్యాలను అర్థం చేసుకోవడం కష్టం, ముఖ్యంగా బాబర్ ఆజం అయితే చాలా కష్టపడుతుంటాడు.కొలంబోలో స్పిన్నర్ల ఆధిపత్యం..

ముఖ్యంగా, భారత్-పాకిస్తాన్ మ్యాచ్ జరగనున్న కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియం స్పిన్నర్లకు అనుకూలమైన వేదిక. అయితే, పాకిస్తాన్ ఇంకా ఈ మైదానంలో ఆడలేదు. సింహాలీస్ స్పోర్ట్స్ క్లబ్‌లో జరిగిన మునుపటి మ్యాచ్‌లో పాకిస్తాన్ బౌలర్లు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉస్మాన్ తారిక్ 4 ఓవర్లలో 27 పరుగులకు 3 వికెట్లు పడగొట్టాడు. షాదాబ్ ఖాన్ 2 వికెట్లు పడగొట్టాడు.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.